# చింతా ప్రభాకర్‌కు బ్రహ్మరథం



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస చైర్మన్ నరహరిరెడ్డి

## సీఎం సభకు తరలిరావాలి

- డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తాం
- పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో అంతరాష్ట్ర బస్టాండ్
- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌ను గెలిపించాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 25 : సంగారెడ్డి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే చింతా ప్రభాకర్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నరహరిరెడ్డి మాట్లాడారు. మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 27న తారా డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న కేసీఆర్ సభకు తరలిరావాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి సంగారెడ్డిలో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేస్తామని ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో అంతర్రాష్ట బస్టాండ్ నిర్మిస్తామన్నారు. సమావేశంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, ఎంఏ హకీమ్, లియాకత్ అలీ, మల్లాగౌడ్ తదితరులు ఉన్నారు.

### రేపు సంగారెడ్డిలో

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**- టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్**



తారా కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను శనివారం తారా ప్రభుత్వ కళాశాల మైదానంలో పరిశీలించారు. స్థానిక నేతలతో కలిసి సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న సంగారెడ్డిలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డి రానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త వార్డులో పర్యటించి జన సమీకరణ చేయాలన్నారు. ప్రతిపక్షాలకు కండ్లు తిరిగేలా సంగారెడ్డి పట్టణం గులాబీమయం కావాలన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ వెంట బీఆర్ఎస్ నాయకులు విజయేందర్ రెడ్డి, రవి ఉన్నారు.

### రేపు ఝరాసంగంలో

## మంత్రి హరీశ్‌రావు ప్రచార సభ



ఝరాసంగంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీఎంఎస్, సీడీసీ చైర్మన్లు

ఝరాసంగం, నవంబర్ 25 : మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే సభను విజయవంతం చేయలని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ కోరారు. ఝరాసంగంలో శనివారం మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, ఎజాజ్ బాబా, సంగమేశ్వర్, బాబూమియా, వెంకటేశం ఉన్నారు.

- జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- హారతులతో మహిళల ఆశీర్వాదం
- పల్లె పల్లెనా మద్దతు
- ఐదు రోజులు కష్టపడండి.. ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా..
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్



కొండాపూర్ : గుంతపల్లిలో చింతా ప్రభాకర్ ప్రచార ర్యాలీ

కొండాపూర్/ సదాశివపేట/ సంగారెడ్డి, నవంబర్ 25 : ఈ నెల 30న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తన కోసం కేవలం ఐదు రోజులు కష్టపడండి.. ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా.. అని కొండాపూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులకు సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొండాపూర్ మండలంలోని మల్కాపూర్, కుతుబ్‌షాయిపేట, గుంతపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తాను ఓడినా ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాన్నారు. ఇప్పు డు జరుగుతున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం ప్రత్యేకంగా రైతుబంధు, రైతుబీమా పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ.400లకే వంట గ్యాస్ అందిస్తామన్నారు. ఆసరా పింఛన్ల ను ఐదేండ్లలోగా రూ. 5 వేలకు పెంచనున్నారన్నారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటేయాలని, గెలిచాక పట్టించుకొని నాయకుడికి బుద్ధిచెప్పాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొండాపూర్ మండలంలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయి లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**జగ్గారెడ్డి.. 40వేల ఇండ్లు ఎవరికీ ఇచ్చావ్?**
**★ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి**

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు 40 వేల ఇండ్లను పంచానని చెప్పుతున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి పట్టాలు ఎవరికి ఇచ్చావో చెప్పాలని సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి సవాల్ చేశారు. ప్రజలకు ఉపయోగపడని జగ్గారెడ్డికి ఓటమి తప్పదని, ప్రజల కోసం శ్రమించే చింతా ప్రభాకర్ గెలుపు తథ్యమని అన్నారు. అందుబాటులో ఉండని వ్యక్తికి ఓటేసిన ప్రయోజనం లేదన్నారు. చింతా ప్రభాకర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎన్నికల పరిశీలకులు తిరుపతిరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, వైస్‌ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, సర్పంచ్‌లు భాగ్యవతి, నర్సింహులు, మాణయ్య, శివలీలాజగదీశ్వర్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజేశ్వర్రావు దేశ్‌పాండే, యాదయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ చైర్మన్లు పవన్‌కుమార్, రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, నాయకులు డాక్టర్ శ్రీహరి, అనంత్ రెడ్డి, మొఖీం, హర్షద్, శంభు, రాజాగౌడ్, జగదీశ్వర్, నగేశ్, శ్రీధర్‌రెడ్డి, మల్లాగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రామాగౌడ్, జైరాం, రఘునాథ్‌రెడ్డి, జలీల్, గురుకిరణ్, ప్రభుదాస్, నాగయ్య, ప్రభుస్వామీ, నరేందర్‌యాదవ్, రవి, భాస్కర్, అమరేందర్ రెడ్డి, షేక్ సాజిత్, మాజీ ఎంపీటీసీ రమణీనరేశ్ పాల్గొన్నారు.


**అభివృద్ధి సేవకుడు 'చింతా'కే మద్దతు**
**★ వీరశైవ లింగాయజ్ సమాజం తీర్మానం**

సదాశివపేట, నవంబర్ 25 : ప్రజా నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే తమ మద్దతు ఉంటుందని వీరశైవ లింగాయత్ సమాజ్ మాజీ అధ్యక్షుడు సిద్ధేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు శివరాజ్‌పాటిల్ స్పష్టం చేశారు. సదాశివపేటలో వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్ పట్టణంలో బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు, ఎడ్లబజార్ బసవేశ్వర కల్యాణ మండప నిర్మాణానికి రూ. 40లక్షలు మంజూరు చేయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీరశైవ సమాజ భవనానికి కోకాపేటలో కోట్లు విలువ చేసే ఎకరం స్థలం, కంది మండలం రూ. 5 కోట్లు విలువ చేసే స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ బసవజయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. వీరశైవ లింగాయత్ అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింహులు, ఎడ్లబజార్ ప్రధాన కార్యదర్శి గందిరాజు, నాయకులు ఆత్మకూర్ నగేశ్, మల్లికార్జున్, శాంత్‌కుమార్ పాల్గొన్నారు.

సంగారెడ్డి మండలం కులబ్గూర్‌లో ఉపసర్పంచ్ హాశం అలీ ప్రచారం చేశారు. కారు గుర్తుపై బటన్ నొక్కి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో వార్డు సభ్యుడు జావీద్ అలీ, నాయకులు ఇక్బాల్ పాల్గొన్నారు.



కొండాపూర్ : గుంతపల్లిలో చింతా ప్రభాకర్ ప్రచార ర్యాలీ



సదాశివపేట : కోనాపూర్‌లో వృద్ధులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయుడు పట్నం రవితేజ



కొండాపూర్ : మల్కాపూర్ చౌరస్తాలో బైక్ ర్యాలీ



సదాశివపేట : సమావేశంలో మాట్లాడుతున్నవీరశైవ లింగాయత్ సమాజం జిల్లా మాజీ అధ్యక్షుడు సిద్ధేశ్వర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.